ఇంటింటా సంక్షేమ వెలుగులు



పోడూరు: లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను వివరిస్తున్న నాయకులు

పోడూరు: సీఎం జగనన్న పాలనలో రాష్ట్రంలో ఇంటింటా సంక్షేమ వెలుగులు విరజిమ్ముతున్నాయనీ, ఊరూరా..వాడవాడలా అభివృద్ధి పనులు పరుగులు పెడుతున్నాయని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. పోడూరు సచివాలయం–2 పరిధిలో శుక్రవారం గ్రామసర్పంచ్ శెట్టిబత్తుల సువర్ణరాజు అధ్యక్షతన 'వై ఏపీ నీడ్స్ జగన్' కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా సచివాలయం వద్ద జెడ్పీటీసీ పెద్దిరాజు, ఎంపీపీ సబ్బితి సుమంగళి సాగర్, సర్పంచ్ సువర్ణరాజు తదితరులు వైఎస్సార్‌సీపీ జెండా ఆవిష్కరించారు. ఇందుకూరి సీతారామరాజు, పోతుమూడి రామచంద్రరావు, రుద్రరాజు శివాజీరాజు, పోడూరి సత్యసాయిబాబా, పోడూరి నాగరాజారావు, గంటా గిరిబాబు పాల్గొన్నారు.

నరసాపురంలో..

నరసాపురం: పట్టణంలోని కప్పలపేట సచివాలయం పరిదిలో,24,27 వార్డుల్లో మున్సిపల్ చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. కావలి రామసీత, గోరు సత్తిబాబు, కేసరి గంగరాజు, పతివాడ పద్మ , వంగలపూడి జక్కరయ్య, బర్రి జయరాజు పాల్గొన్నారు.

ఆచంటలో..

పెనుగొండ: పేదల సంక్షేమం, సంతోషం కోసం ముఖ్యమంత్రి వైఎస్‌జగన్ మోహన్‌రెడ్డి మరోసారి ఎన్నిక కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆచంట సర్పంచ్ కోట సరోజనీ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం ఆచంట బాలంవారి పాలెంలో ఇంటింటికి వెళ్లి వారికి కలిగిన మేలుతో పాటు, సీఎం జగన్‌కు ఎన్ని పాయింట్లు కేటాయిస్తారంటూ వారిని స్వయంగా కలిసి ముచ్చటించారు. కార్యక్రమంలో తమరాడ చంద్రశేఖర్ కుక్కల కిరణ్‌కుమార్, పెచ్చెట్టి సత్యనారాయణ, అడ్డాల పెద్దిరాజు, సుంకర సీతారామ్, జక్కంశెట్టి చంటి, తమరాడ చంద్రశేఖర్, కుక్కల కిరణ్‌కుమార్ పాల్గొన్నారు.

పెనుగొండలో

పెనుగొండ గ్రామ సచివాలయం -01లో ఆంధ్రప్రదేశ్ జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా నాయకులు, వలంటీర్లు ఇంటింటికీ వెళ్లి వారికి చేసిన మేలు వివరించారు. కార్యక్రమంలో నల్లిమిల్లి వేణుప్రతాపరెడ్డి, సాకా సుబ్రహ్మణ్యం, తిక్కిరెడ్డి పవన్‌కుమార్, కుడిపూడి సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

జగన్‌పైనే ప్రజలకు విశ్వాసం

పాలకొల్లు అర్బన్: సంక్షేమ పథకాలు అందించిన సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పట్ల ప్రజలు పూర్తి విశ్వాసంతో ఉన్నారని రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ చెల్లెం ఆనందప్రకాష్ అన్నారు. పాలకొల్లు మండలం యాళ్లవానిగరువు సచివాలయం – 2 వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ కార్యక్రమం న్వహించారు. కార్యక్రమంలో విప్పర్తి ప్రభాకరరావు, పెదపాటి పెద్దిరాజు, పార్కి వెంకటరత్నం, చిట్టూరి ఏడుకొండలు, నక్కా ఇర్మియారాజు, గుమ్మాపు పెద్దిరాజు పాల్గొన్నారు.

యలమంచిలిలో..

యలమంచిలి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నాలుగున్నరేళ్ల పాలనలో మీకు లేదా మీ కుటుంబానికి న్యాయం జరిగిందని భావిస్తేనే వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీకి ఓటెయ్యమని డీసీఎంఎస్ మాజీ చైర్మన్, దెందులూరు అసెంబ్లీ నియోజకవర్గ వైఎస్సార్ సీపీ పరిశీలకులు యడ్ల తాతాజీ కోరారు. ఆర్యపేట గ్రామంలోని సచివాలయం వద్ద శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమం నిర్వహించారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయం వద్ద ఉన్న దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద పార్టీ జెండాను ఎగురవేశారు. మేడిది విజయ జ్ఞానమణి, ఎంపీపీ రావూరి వెంకటరమణ బుజ్జి, పాత్తూరి బుచ్చిరాజు, మానుకొండ సోమరాజు, దొంగ విజయ్‌కుమార్, బోనం బులి వెంకన్న, ఓదూరి భాస్కరరావు పాల్గొన్నారు.

పెనుమంట్రలో..

పెనుమంట్ర: మండలంలోని వెలగలవారిపాలెంలో శుక్రవారం వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వెలగల సుగుణ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో పెనుమంట్ర ఎంపీపీ కర్రి వెంకట నారాయణరెడ్డి గ్రామ కమిటీ అధ్యక్షుడు తాడి రాజారెడ్డి నివాసం వద్ద పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గ్రామ సచివాలయం వద్ద డిస్‌ప్లే బోర్డును ఎంపీటీసీ సభ్యురాలు మాంద్రు శాంతకుమారి ఆవిష్కరించారు. వెలగల వెంకటరమణ, కొవ్వూరి చిన్నారెడ్డి, కొవ్వూరి వేణుమాధవరెడ్డి, గూడూరి దేవేంద్రుడు పాల్గొన్నారు.

చెత్త తొలగింపు పనులు ప్రారంభం



రీ సైక్లింగ్ యూనిట్‌ను పరిశీలిస్తున్న గుడాల శ్రీహరిగోపాలరావు (గోపి)

పాలకొల్లు అర్బన్: పట్టణంలోని యడ్లబజారులో కొండలా పేరుకు పోయిన చెత్తను తొలగించే పనులు ప్రారంభించారు. చెత్త నుంచి ప్లాస్టిక్, మట్టి, ఇనుము, ఇసుక, ఇతర వ్యర్థాలను వేరుచేసే ప్రక్రియను వైఎస్సార్ సీపీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) శుక్రవారం పరిశీలించారు. అవినాష్ ఏజెన్సీ ద్వారా చెత్తను రీసైక్లింగ్ చేపట్టారు. యడ్లబజార్ డంపింగ్‌యార్డులో 25,181 టన్నుల చెత్తను రీసైక్లింగ్ చేయడానికి అవినాష్ ఏజెన్సీకి టెండర్లు అప్పగించారు. ఆయన వెంట దెందులూరు నియోజకవర్గ పరిశీలకుడు యడ్ల తాతాజీ, వార్డు ఇన్‌చార్జ్ రుంకాని దుర్గారావు, మాజీ కౌన్సిలర్ దొమ్మేటి వెంకట్రావు, ఆలయాల చైర్మన్‌లు కోరాడ శ్రీనివాసరావు, నంబూరు శ్రీగంగా పవన్‌కుమార్, జోగి వెంకటేశ్వరరావు, కొండేటి రవి, చెన్ను విజయ్ ఉన్నారు.

నిధుల మంజూరుకు కృషి

పెనుగొండ: సిద్ధాంతం ముస్లింలకు సోదరులకు కమ్యూనిటీ భవన నిర్మాణానికి నిధులు మంజూరుకు కృషి చేస్తానని ని మాజీ మంత్రి, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు చెరుకువాడ శ్రీరంగనాథరాజు భరోసా ఇచ్చారు. శుక్రవారం తూర్పుపాలెంలో మాజీ మంత్రి రంగనాథరాజును సిద్ధాంతం ముస్లింలు మర్యాదపూర్వకంగా కలిశారు. జెడ్పీటీసీ గుంటూరి పెద్దిరాజు, పెన్మెత్స విశ్వనాథరాజు, దామోదర్, కంకిపాటి డేవిడ్ పాల్గొన్నారు.

కార్యకర్తలే కొండంత అండ

పోడూరు: వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే కొండంత బలమని జెడ్పీటీసీ సభ్యుడు గుంటూరి పెద్దిరాజు అన్నారు. పాలకొల్లులో ఇటీవల నిర్వహించిన సామాజిక సాధికార బస్సు యాత్ర బహిరంగసభ విజయవంతం అయిన సందర్భంగా కొమ్ముచిక్కాలలో శుక్రవారం ఆయన అధ్యక్షతన కార్యకర్తలతో కృతజ్ఞతా సమావేశం నిర్వహించారు. సమావేశంలో పెద్దిరాజు మాట్లాడుతూ బహిరంగసభకు మండలంలో పాలకొల్లు నియోజకవర్గం పరిధిలోని 8 గ్రామాల నుంచి 5వేల మంది పైగా తరలివచ్చారన్నారు. జిన్నూరు సొసైటీ చైర్మన్ డీటీడీసీ బాబు, ఏపీ హౌసింగ్ కార్పొరేషన్ డైరెక్టర్ పెదపాటి పెద్దిరాజు, పెనుమదం సొసైటీ చైర్మన్ కొప్రపాటి వీరాస్వామి, కొమ్ముచిక్కాల గ్రామకమిటీ అధ్యక్షులు నాగరాజు బాలాజీవర్మ, జేసీఎస్ కన్వీనర్ బళ్ల రాజశేఖర్, పేద్ర భక్తాంజనేయులు, పాల్గొన్నారు.

పాలకవర్గ నిర్ణయాలు పక్కాగా అమలు చేయాలి

నరసాపురం: పాలకవర్గ నిర్ణయాలను పక్కాగా ప్రజాధనం వృదా కాకుండా అమలు చేసే విధంగా అధికారులు పని చేయాలని నరసాపురం మున్సిపల్ కౌన్సిలర్లు పలువురు డిమాండ్ చేశారు. శుక్రవారం మున్సిపల్ కౌన్సిల్ సమావేశం చైర్‌పర్సన్ బర్రి శ్రీవెంకటరమణ అధ్యక్షతన నిర్వహించారు. కాటన్‌పార్కు నిర్వహణను ప్రైవేట్ వారికి ఇచ్చేలా, అందుకు నిర్వాహకులకు ప్రతీనెలా కొంత సొమ్ము చెల్లించే విధంగా నిర్ణయం తీసుకునే అంశంలో మున్సిపల్ కో–ఆప్షన్ సభ్యుడు షైకేఎస్ ఆహ్వానించారు. అలాగే బాలయ్యపార్కు అభివృద్ధి విషయంలో గతంలో జరిగిన అవినీతి వ్యయమారాలు వెలికి తీయాలని షైకేఎస్ డిమాండ్ చేశారు. పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా విషయంలో ఎలాంటి లోపాలు లేకుండా చర్యలు చేపట్టాలని వైస్ చర్మన్ కొత్తపల్లి నాని కోరారు. కార్యక్రజుంమలో కౌన్సిలర్లు కేసరి గంగరాజు, పాలూరి బాబ్జి, అడిదల శ్యామల, బర్రి జయరాజు, బొంతు రాజశేఖర్, సిర్రా కాంతమ్మ, బొమ్మిడి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాల అభివృద్ధికి రూ.కోటి విరాళం

పెనుమంట్ర: మండలంలోని వెలగలవారిపాలెంలో శిథిలమైన పాఠశాల పునర్నిర్మాణానికి తనవంతుగా కోటి రూపాయలు విరాళంగా అందజేస్తానని వైఎస్సార్‌సీపీ గ్రామ అధ్యక్షుడు తాడి రాజారెడ్డి కుమారుడు, పార్టీ యువజన నాయకుడు తాడి అజయ్‌రెడ్డి ప్రకటించారు. శుక్రవారం సాయంత్రం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద జగనన్న సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డు ఆవిష్కరించారు.ఈ సందర్భంగా జరిగిన సభలో వార్డు మెంబర్ ఒకరు పాఠశాల భవనం పూర్తిగా శిథిలావస్థకు చేరిందని ఎంపీపీ దృష్టికి తీసుకొచ్చారు. ఈ క్రమంలో అజయ్‌రెడ్డి స్పందిస్తూ పాఠశాల భవన నిర్మాణం, విద్యాభివృద్ధి కోసం తనవంతుగా కోటి రూపాయలు విరాళంగా అందజేస్తానని ప్రకటించారు.